'నూతన' ఉత్సాహం..!

నూతన సంవత్సర ఆరంభం రోజున పల్లెలు-పట్టణాలు, పిల్లలు-పెద్దలు తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా గడిపారు. పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అర్ధరాత్రి వేళ మొదలైన సంబురాలు.. ఆటాపాటలు, విందూవినోదాలతో రోజంతా కొనసాగాయి. ప్రజలకు మంత్రులు-ఎమ్మెల్యేలు, వారికి ప్రముఖులు-నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

ఖమ్మం, జనవరి 1: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఖమ్మం రూరల్ మండలం శ్రీసిటీలోని నివాసంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారికి కూడా మంత్రిశుభాకాంక్షలు తెలియజేశారు. నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో పావురాన్నిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎగురవేశారు. తన విజయానికి సహకరించిన టీడీపీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఖమ్మంలోని టీడీపీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

కొణిజర్ల, జనవరి 1: రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కొణిజర్ల సర్పంచ్ సూరంశెట్టి రామారావు, సూపర్ జెమ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ కొనతం ఉమాశంకర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కల్లూరు, జనవరి 1: రాష్ట్ర రెవెన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నారాయణపురంలో తన తండ్రి రాఘవరెడ్డి స్మారకస్థూపంపై సోమవారం పూలమాల వేసి నివాళి అర్పించారు. తన నివాసానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాదరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి, డాక్టర్ దయానంద్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సత్తుపల్లి, జనవరి 1: స్థానిక నేతాజీరోడ్‌లోని చర్చిలో ఎమ్మెల్యే మట్టా రాగమయి కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో రిటైర్డ్ కార్మికులతో కలిసి కేక్ కట్ చేశారు.

కల్లూరు, జనవరి 1: కల్లూరులోని చర్చిల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి పాల్గొన్నారు.

సత్తుపల్లి, పెనుబల్లి, జనవరి 1: మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను ఖమ్మంలోని ఆయన నివాసంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిలర్లు అద్దంకి అనిల్, రఘు, నాయకులు నరుకుళ్ల శ్రీనివాసరావు, వల్లభనేని పవన్, పెనుబల్లి మండల నాయకులు పాల్గొన్నారు.

సత్తుపల్లి రూరల్, జనవరి 1: కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి కేక్ కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్, ఏసీపీ రామానుజం, బార్ అధ్యక్షుడు పాకలపాటి శ్రీనివాసరావు, కార్యదర్శి వెంకట్రావు, కోర్టు కార్యదర్శి బోయినపల్లి రవి పాల్గొన్నారు.

మధిర, జనవరి 1: జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు సోమవారం ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలు నిర్వహించారు. జడ్పీ సీఈవో వింజం అప్పారావు, డిప్యూటీ సీఈవో కే చంద్రశేఖర్‌లు జడ్పీ చైర్మన్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మధిర కోర్టులో బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయమూర్తి పీ కార్తీక్‌రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మధిర మున్సిపల్ వైర్‌పర్సన్ మొండితోక లతకు మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ విద్యాలత శుభాకాంక్షలు తెలిపారు.

కూసుమంచి, జనవరి 1: పోలీస్ స్టేషన్‌లో జరిగిన వేడుకలో సీఐ జితేందర్ రెడ్డి, ఎస్సై రమేశ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, జనవరి 1: జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. క్యాలెండర్‌ను ఈవో జగన్మోహన్‌రావు ఆవిష్కరించారు.

సత్తుపల్లి రూరల్: కేక్ కట్ చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి

సత్తుపల్లి: మాజీ ఎమ్మెల్యే సండ్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కూసుమంచి: పోలీస్ స్టేషన్‌లో కేక్ కట్ చేస్తున్న సీఐ జితేందర్ రెడ్డి, ఎస్సై రమేశ్

వైరా టౌన్: కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు

ఖమ్మం దానవాయిగూడెంలోని ఎంజేపీ పాఠశాలలో నూతన సంవత్సర వేడుక

ఖమ్మం: ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో పావురాన్ని ఎగురవేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కల్లూరు: రాఘవరెడ్డి స్మారక స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి పొంగులేటి

సత్తుపల్లి: చర్చిలో కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి


మధిర: వేడుకలో న్యాయమూర్తి, న్యాయవాదులు

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

తిరుమలాయపాలెం, జనవరి 1: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. తిరుమలాయపాలేనికి చెందిన మల్లెల లక్ష్మణ్ ఖమ్మంలోని ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్నాడు. కంపెనీ పనిపై ములకలపల్లి వెళ్లి తిరిగి బైక్‌పై స్వగ్రామానికి వస్తుండగా గ్రామ సమీపంలోని ఇటుకల బట్టి వద్దకు రాగానే రమణ తండా వైపు వెళ్తున్న మరో బైక్ ఎదురుగా వెళ్లి ఢీకొట్టింది. మల్లెల లక్ష్మణ్ (24) అక్కడికక్కడే మృతిచెందాడు. అదే గ్రామానికి చెందిన మరో ద్విచక్ర వాహనదారుడు బానోత్ అరవింద్‌కు స్వల్ప గాయాలయ్యాయి. లక్ష్మణ్‌కు భార్య, ఎనిమిది నెలల బాబు ఉన్నారు. మృతుడి తండ్రి నాగేశ్వరావు ఫిర్యాదుతో కేసు నమోదైంది.

కాలస్వరూపుడు భగవంతుడు

సత్తుపల్లి రూరల్, జనవరి 1: కాలస్వరూపుడైన భగవంతుడు మనల్ని చల్లగా చూడబట్టే మనమంతా ఆయురారోగ్యాలతో ఉండగలుగుతున్నామని ప్రవచనకర్త నల్లాన్ చక్రవర్తుల సీతారామానుజాచార్యులు అన్నారు. ధనుర్మాసం సందర్భంగా రేజర్ల సీతారామచంద్రస్వామి ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు వినిపించారు.

నేడు 114 ప్రాంతాల్లో సభలు

ఖమ్మం, జనవరి 1: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజైన మంగళవారం జిల్లాలోని 21 మండలాలు, నాలుగు మున్సిపాలిటీలు, ఒక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 114 ప్రాంతాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ సభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉదయం షెడ్యూల్‌లో మండలాల వారీగా బోనకల్లులో చినబీరవల్లి, రావినూతల, చింతకానిలో తిమ్మినేనిపాలెం, చింతకాని, ఏన్కూరులో రాయమాదారం, నూకాలంపాడు, కల్లూరులో పేరువంచ, ముచ్చారం, కామేపల్లిలో ముచ్చర్ల, సాతానిగూడెం, ఖమ్మం రూరల్లో కొండాపురం, మంగళగూడెం, కొణిజర్లలో తీగలబంజర, చిన్నగోపతి, కూసుమంచిలో చేగొమ్మ, పెరికసింగారం, కొత్తూరు, మధిరలో సిద్దినేనిగూడెం, మునగాల, మధిర మున్సిపాలిటీలో 10వ వార్డు, ముదిగొండలో కమలాపురం, మాదాపురం, నేలకొండపల్లిలో మోటాపురం, రావిగూడెం, పెనుబల్లిలో భావన్నపాలెం, కందిమల్ల వారి బంజర, రఘునాథపాలెంలో రఘునాథపాలెం, గణేశ్వరం, వీ వెంకటాయపాలెం, సత్తుపల్లిలో 10, 19 వార్డులు, సత్తుపల్లిలో కిష్టారం, తొడితాళగూడెం, సింగరేణిలో బాజుమళ్లాయిగూడెం, పోలంపల్లి, తల్లాడలో ముద్దునూరు, తల్లాడ, తిరుమలాయపాలెంలో పాతర్లపాడు, తిరుమలాయపాలెం, జూపెడ, వేంసూరులో దుద్దెపూడి, కల్లూరుగూడెం, వైరాలో అష్టగుత్తి, విప్పలమడక, వైరా మున్సిపాలిటీలో 7వ వార్డు, ఎర్రుపాలెంలో పెగళ్లపాడు, చొప్పకట్లపాలెం గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు వివరించారు. అలాగే, మధ్యాహ్నం షెడ్యూల్‌లో మండలాల వారీగా బోనకల్లులో గోవిందాపురం (ఎల్), జానకిపురం, చింతకానిలో మత్కెపల్లి, లచ్చగూడెం, ఏన్కూరులో గార్లఒడ్డు, నాచారం, కల్లూరులో పుల్లయ్యబంజర, ఓబుల్ రావు బంజర, కామేపల్లిలో ఊటుకూరు, తాళ్లగూడెం, ఖమ్మం రూరల్లో ఎంవీ పాలెం, తనగంపాడు, కొణిజర్లలో సాలేబంజర, పెద్దగోపతి, కూసుమంచిలో ముత్యాలగూడెం, రాజుపేట, ఎర్రగడ్డతండా, మధిరలో ఇల్లూరు, మధిర మున్సిపాలిటీలో 13, 20 వార్డులు, ముదిగొండలో గంధసిరి, యడవల్లి, నేలకొండపల్లిలో చెన్నారం, మంగాపురం తండా, పెనుబల్లిలో రామచంద్రాపురం, అడవిమల్లెల, రఘునాథపాలెంలో రఘునాథపాలెం, చింతగుర్తి, వీ వెంకటాయపాలెం, సత్తుపల్లి మున్సిపాలిటీలో 11వ వార్డు, సత్తుపల్లిలో కొత్తూరు, కిష్టారం, సింగరేణిలో మాదారం, బోటితండా, ఉసిరికాయలపల్లి, తల్లాడలో కేశవాపురం, తల్లాడ, తిరుమలాయపాలెంలో గోల్‌తండా, బాలాజీనగర్ తండా, పైనంపల్లి, వేంసూరులో భీమవరం, లచ్చన్నగూడెం, వైరాలో గొల్లెనపాడు, లింగన్నపాలెం, వైరా మున్సిపాలిటీలో 8వ వార్డు, ఎర్రుపాలెంలో తేళ్లపాలెం, మామునూరు గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఇక ఖమ్మం నగరంలో ఉదయం షెడ్యూల్‌లో 18వ డివిజన్ శ్రీరాం హిల్స్ , శ్రీరాంనగర్, 20వ డివిజన్ మాణిక్యనగర్, గొల్లగూడెం, 21వ డివిజన్ పాకబండబజార్, చెరువుబజార్, 22వ డివిజన్ శాంతినగర్, 23వ డివిజన్ ముస్తాఫానగర్, 25వ డివిజన్ బ్రాహ్మణబజార్, 26వ డివిజన్ చర్చికంపౌండ్, సుగ్గలవారితోట, 27వ డివిజన్ శ్రీనివాసనగర్, 28వ డివిజన్ ప్రకాశ్‌నగర్, 32వ డివిజన్ గాంధీనగర్, గుట్టలబజార్, మధ్యాహ్నం షెడ్యూల్‌లో 18వ డివిజన్ శ్రీరామ్‌హిల్స్, శ్రీరాంనగర్, 20వ డివిజన్ మాణిక్యనగర్, 21వ డివిజన్ పాకబండబజార్, చెరువుబజార్, 22వ డివిజన్ శాంతినగర్, 23వ డివిజన్ ముస్తాఫానగర్, 25వ డివిజన్ బ్రాహ్మణబజార్, 26వ డివిజన్ చర్చికంపౌండ్, సుగ్గలవారితోట, 27వ డివిజన్ శ్రీనివాసనగర్, 28వ డివిజన్ ప్రకాశ్‌నగర్, 32వ డివిజన్ గాంధీనగర్, గుట్టలబజార్ ప్రాంతాల్లో వార్డు సభలు సభలు నిర్వహించనున్న కలెక్టర్ వివరించారు.

పేదలకు దుస్తులు పంపిణీ


దస్తులు పంపిణీ చేస్తున్న మంద సంజీవరావు

రఘునాథపాలెం, జనవరి 1: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని మంచుకొండ గ్రామానికి చెందిన క్రీస్తు కృప ప్రార్థన సంఘం ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులకు సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మంద సంజీవరావు మాట్లాడుతూ.. 2024 సంవత్సరంలో అందరికీ శుభం కలగాలని ఆకాంక్షించారు. సంఘం కార్యదర్శి నిరీక్షణ నాగమణి, ప్రభాకర్, శేషయ్య, నరేశ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

తల్లాడలో దుప్పట్లు..

తల్లాడ, జనవరి 1 : తల్లాడలోని రాజులబజార్ ఎదురుగా ఉన్న క్రీస్తు ప్రార్థనా మందిరంలో వృద్ధులు, వితంతువులకు పోలేపల్లి వెంకయ్య, అప్పమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

వీల్‌చైర్ అందజేత

వీల్ చైర్ అందిస్తున్న లయన్స్ క్లబ్ బాధ్యులు

వైరా రూరల్, జనవరి 1: మండలంలోని తాటిపూడి గ్రామానికి చెందిన దివ్యాంగుడైన ఆవల రామారావుకు వైరా లయన్స్ క్లబ్ సభ్యురాలు పదిమల పుష్పలత సోమవారం వీల్‌చైర్ అందించారు. క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ ఉపేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

కారేపల్లి, జనవరి 1: రంగురాళ్లబోడులో కత్తి పోటుకు గురైన రాజు సోమవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు. పాత గొడవల నేపథ్యంలో శుక్రవారం రాత్రి రాజును బానోత్ బాలాజీ కత్తితో పొడిచాడు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజు మృతిచెందాడు. మృతుని భార్య భారతి ఫిర్యాదుతో బాలాజీతోపాటు మరో ముగ్గురిపై కేసు నమోదైంది.

చింతకాని, జనవరి 1: మండలంలోని తిమ్మినేనిపాలెం గ్రామానికి చెందిన కే శ్రీనివాసరావు (55) ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. చింతకాని ఎస్సై రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 25న శ్రీనివాసరావు తన పొలంలో వరి కోత మిషన్‌లో వరి కోయిస్తుండగా ప్రమాదవశాత్తూ దాని కింద పడడంతో గాయపడ్డాడు. ఆయన ఆదివారం రాత్రి మృతిచెందాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదుతో కేసు నమోదైంది.

నూతన సంవత్సర వేడుకలు

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 1: నగరంలోని న్యూరిడ్జ్ పాఠశాలలో నూతన సంవత్సరం వేడుకలను నిర్వహించారు. కరస్పాండెంట్ కాపూరి పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పీఆర్‌టీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు మోతుకూరి మధు, యలమద్ది వెంకటేశ్వర్లు, కట్టా శేఖర్‌రావు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

వైరా రూరల్, జనవరి 1 : నూతన సంవత్సరం పురస్కరించుకొని సోమవారం గొల్లపూడి గ్రామంలో వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు వైరా 13వ వార్డుకు చెందిన సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఎన్ఎస్‌యుఐ నాయకులు గరిడేపల్లి కిషోర్, షేక్ అంజద్, హైమద్, సాయి, బుడిగి రాము, నవీన్, రాము, షేక్ నబి, జూపూడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డీసీసీబీ క్యాలెండర్ ఆవిష్కరణ

ఖమ్మం రూరల్, జనవరి 1: నగరంలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సమావేశ మందిరంలో డీసీసీబీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బ్యాంకు చైర్మన్ కూరాకుల నాగభూషణం సోమవారం ఆవిష్కరించారు. డీసీసీబీ సీఈవో అబ్దుల్ ఉర్ రహమాన్, జీఎంలు నర్మద, పద్మావతి పాల్గొన్నారు.

ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు

ఖమ్మం, జనవరి 1: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఉదయం పీఎస్ఎల్‌వీ – సీ 58 రాకెట్‌ను ఇస్రో శాస్త్రవేత్తలు ఇస్రోనింగిలోకి విజయవంతంగా ప్రయోగించడం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎక్స్–రే మూలాలను అన్వేషించడమే ప్రధాన లక్ష్యంగా ఎక్స్ పోశాట్ ఉపగ్రహాన్ని ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపడం అభినందనీయం అన్నారు. ఈ ఉపగ్రహ జీవిత కాలం ఐదేళ్లు కాగా.. పీఎస్ఎల్వీ రాకెట్ సిరీస్‌లో ఈ ప్రయోగం 60వది కావడం విశేషమన్నారు. రాకెట్ ప్రయోగంలో భారత్ ప్రపంచ దేశాలకు ఏ మాత్రం తీసిపోకుండా ఒక అడుగు ముందే ఉండడం దేశానికే గర్వకారణమని అన్నారు. ప్రయోగంలో పాల్గొన్న ఇస్రో శాస్త్రవేత్తలకు, ఇంజినీర్లకు, సాంకేతిక సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు.

మంత్రులకు సత్కారం

ఖమ్మం, జనవరి 1: న్యూ ఇయర్ సందర్భంగా రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను టీజీవోస్ నాయకులు సత్కరించారు. ఖమ్మంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముని అక్షింతలతో ఊరేగింపు

ముదిగొండ: శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

ముదిగొండ, జనవరి 1: అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను రామ భక్తులు సోమవారం ముదిగొండలో ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో అర్చకుడు రొంపిచర్ల కిశోర్, యజ్ఞేష్ పూజలు చేశారు. అనంతరం భక్తులు అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించి గ్రామస్తులకు అక్షింతలు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు అల్లిక శ్రీకాంత్, నేరేడు శివకృష్ణ, వున్నం వెంకయ్య, బత్తిని సాయి, నరేందర్, పవన్, సాయిరాం, గోవిందరావు పాల్గొన్నారు.

బోనకల్లు, జనవరి 1: మండలంలోని 22 గ్రామాల్లో రాముడి అక్షింతలను భక్త బృందం సోమవారం ఇంటింటికి అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కిలారు రామకోటేశ్వరరావు, గంగుల పిచ్చేశ్వరరావు, పర్సన బోయిన వెంకటి, మోర్ల శ్రీనివాసరావు, మామిళ్ల కొండలరావు మాట్లాడుతూ అయోధ్య నుంచి అక్షింతలను మండలంలోని ముష్కికుంట్ల కోదండ రామాలయానికి వచ్చాయన్నారు. ఈ నెల 22న అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఈ అక్షింతలను ప్రతి భక్తుడు శిరస్సుపై వేసుకోవాలన్నారు. ఆ రోజు సాయంత్రం దీపోత్సవ వేడుకగా నిర్వహించాలన్నారు.

నేడు ఉచిత కంటి శిబిరం

సత్తుపల్లి టౌన్, జనవరి 1: పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో మంగళవారం ఉదయం వరంగల్ శరత్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

FLAT FOR SALE

★ కొత్తగూడెం, గౌతమ్‌నగర్ ఏరియాలలో 3 అంతస్తుల బిల్డింగ్, 1st Floor, 2nd Floor అమ్మబడును. పడమర ముఖం కొత్త డబుల్‌బెడ్ రూం ప్లాట్లు కబ్‌బోర్డ్స్ కలిగి ఉంది. బ్యాంక్ లోన్ సౌకర్యంకలదు., సెల్ : 9398923124
KMM

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

INDUSIND BANK LTD.
LIGHT COMMERCIAL VEHICLE FOR SALE
1). MAHINDRA BOLERO CAMPER GOLD BS VI, TS04UD6833, MODEL - 2021
Cell:7338930766
H NO 6-2-102/2 ,BESIDE POLAS BAKERY NEXT ROAD ,JAMMIBANDA , NEAR ZP CENTRE ,KHAMMAM -507002

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616